11022025-DIS-04_Layout 1 2/11/2025 3:10 AM Page 1

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

నమస్తే తెలంగాణ

'ఆప్'ను ఓడించారు

బీజేపీ ఎట్టకేలకు ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ని ఓడించింది. కేంద్రంలో గత పదేండ్లకు పైగా అధికారం చెలాయిస్తున్న పార్టీకి ఇది చిరకాల స్వప్నం. అయితే నీట్ల పరంగా బీజేపీకి చాలానే వచ్చినప్పటికీ ఓట్ల పరంగా పెద్ద తేడాలేకపోవడం గమనార్హం. గెలిచిన, ఓడిన పార్టీల మధ్య ఓట్ల తేడా కేవలం రెండు శాతం లోపే ఉండటం గమనార్హం. ఇది బీజేపీ విజయమా? ఆప్ ఓటమా? అనే సందిగ్ధాన్ని కలిగించాయి ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలు. బీజేపీ మీద కన్నా ఆప్ మీదే అస్త్రాలను సంధిస్తూ రంగంలోకి దిగిన కాంగ్రెస్ పార్టీకి ఓ ఆరు శాతం ఓట్లు, సున్నా సీట్లు వచ్చాయి. బీజేపీని ఓడిస్తామని చెప్పుకొని తిరిగే కాంగ్రెస్ ఇలా ఆ పార్టీ గెలుపునకు పరోక్షంగా ఎలా సాయపడింది? అనేది ప్రశ్న. బీజేపీని ఓడించాలనే లక్ష్యాన్ని మధ్యలోనే గాలికి వదిలేసిందా? బీజేపీకి బీ టీమ్'గా మారిందా? అనే సందేహం రాకమానదు.

ఏదేమైనప్పటికీ ఆప్ గ్రాఫ్ పడిపోయింది. జాతీయ పార్టీలమని విర్రవీగే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను అంటుకు లేకుండా మట్టికరిపించడం ద్వారా 'ఆప్' తొలిసారిగా అధికారం చేపట్టింది. ఆ తర్వాత రెండు ఎన్నికల్లోనూ ఆ రెండు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించింది. కేంద్రానికి పక్కలో బల్లెంలా తయారైంది. రెండో రాష్ట్రమైన పంజాబ్‌లోనూ గెలిచి నేనూ జాతీయ పార్టీనే అని సవాల్ విసిరే స్థాయికి ఎదిగింది. అటు కేంద్రంలోని బీజేపీ సర్కారు కూడా 'ఆప్' పరిపాలనకు అడుగడుగునా ఆటంకాలు సృష్టించింది. లెఫ్టినెంట్ గవర్నర్‌తో అన్ని వ్యవస్థలను ఉపయోగించుకుని వేధించింది. ఈ వైరం అభివృద్ధికి ఆటంకంగా పరిణమించి, ప్రజలకు దీనివల్ల విసుగు కలిగి ఉండవచ్చు. పైగా బీజేపీ అతిరథ మహారథుల్ని ప్రచారం రంగంలోకి దింపింది. ప్రధాని నరేంద్ర మోదీ అప్‌దా (ఆపద) విముక్తి అంటూ ఇచ్చిన పిలుపు ప్రభావం చూపింది. మహారాష్ట్రలో బీజేపీ 'బటేంగే తో కటేంగే' (విడిపోతే ఓడిపోతాం) నినాదంతో జరిపిన ప్రచారాన్ని ఇది గుర్తు చేసింది.

పన్నెండేండ్ల పరిపాలన తర్వాత ప్రభుత్వ వ్యతిరేకత కనిపించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. పైగా కాలుష్యంతో పాటుగా నగరం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో 'ఆప్' ఎదుర్కొన్న వైఫల్యాలు ఓటమికి దారితీశాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో నుంచి పుట్టుకు వచ్చిన పార్టీ చివరకు అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఓడిపోవడం విచిత్రమే. ఆ ఆరోపణల్లో నిజమెంత అనేది వేరే విషయం. అవి కోర్టులో ఎంతవరకు నిలుస్తాయనేది సందేహమే. కానీ పదేపదే అవినీతి గురించే బీజేపీ రచ్చ చేసింది. ముఖ్యమంత్రి సహా ఆ పార్టీ సీనియర్ నేతలను జైలులో వేసింది. అరవింద్ కేజ్రీవాల్ ఎంత వ్యూహాత్మకంగా తిప్పికొట్టినా ప్రజల మనసుల్లో అనుమానాలు కలిగించడంలో బీజేపీ కృతకృత్యమైంది. ఈ విషయంలో కేంద్రం పెంపుడు జంతువుల్లాంటి ఈడీ, సీబీఐ వంటి సంస్థలు నిర్వహించిన సహాయక పాత్రను తక్కువగా అంచనా వేయలేం.

'ఎంకి పెండ్లి సుబ్బి చావుకొచ్చింది' అన్నట్టుగా ఢిల్లీ ఫలితాలు ఇండియా కూటమికి చావుదెబ్బగా పరిణమించాయి. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత కొడిగట్టిన దీపంలా తయారైన ఐక్యత 'ఆప్' పరాజయంతో కొండెక్కింది. పరస్పర విమర్శలు చూస్తుంటే కూటమి పార్టీలకు ఉమ్మడి లక్ష్యం, ధ్యేయం అనేవి ఉన్నాయా అనిపిస్తుంది. 'హర్యానాలో మా ఓటమికి 'ఆప్' కారణం కనుక ఢిల్లీలో ఆ పార్టీని ఓడించి చూపాం' అనేది కాంగ్రెస్ వాదనగా కనిపిస్తున్నది. గత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ఆధిపత్యానికి ఇండియా కూటమి అడ్డుకట్ట వేయగలిగింది. అయితే అదే సమయంలో అది పూర్తిస్థాయి విజయం తెచ్చిపెట్టలేకపోయింది. తర్వాత వరుస ఎదురుదెబ్బలతో ఇండియా కూటమి క్షీణదశకు చేరుకున్నది. అటు పార్లమెంటు ఎన్నికల్లో సొంతంగా మెజారిటీ సాధించుకోలేక చతికిల పడ్డ బీజేపీకి ఢిల్లీ విజయం ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. దేశంలో విపక్షం ముక్కచెక్కలు అవుతుండటం ఆ పార్టీకి అదనపు శక్తిని ఇస్తుందని చెప్పవచ్చు.

తట్టా బుట్టా సర్దుకో

పాడి కౌశిక్‌రెడ్డి

శతాబ్దానికి పైగా చరిత్ర ఉన్న పార్టీ, అర్ధ శతాబ్దానికి పైగా సువిశాల భారతాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్. గత వైభవాన్ని చూసి మురిసిపోతున్న ఆ పార్టీ కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ముంగిట ఉన్నది. గత దశాబ్ద కాలంగా దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా పరాభవాన్ని మూటగట్టుకుంటూ వస్తున్న హస్తం పార్టీ తాజాగా జరిగిన ఢిల్లీ ఎన్నికల్లోనూ ఓటమిపాలైంది. విఫల నాయకుడిగా ముద్రపడ్డ రాహుల్‌గాంధీకి, వైఫల్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన రేవంత్ రెడ్డి తోడవడంతో ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి పరిపూర్ణమైంది.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ ఎన్నికల బాధ్యతలను మొదటినుంచీ తన భుజాలపై వేసుకున్నారు. తనను చూసి ఓట్లేయాలని ఢిల్లీ ఓటర్లను అభ్యర్థించారు. తెలంగాణ తరహాలో ఢిల్లీలోనూ ప్రకటించిన గ్యారెంటీలకు తాను గ్యారెంటీ అని హామీ ఇచ్చారు. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వం తరపున సాయం చేస్తానని, గ్యారెంటీల అమలు జిమ్మేదారి తనదేనని వాగ్దానం చేశారు. ఇంకా చెప్పాలంటే తెలంగాణ పాలనకు ఢిల్లీ ఎన్నికలు రెఫరెండంగా మార్చేశారు. విజ్ఞులైన ఢిల్లీ ఓటర్లు రేవంత్ సారథ్యంలోని తెలంగాణ పాలనను నిశితంగా పరిశీలించారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధికి నిదర్శనంగా, సంక్షేమానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ.. నేడు రేవంత్ పాలనలో వైఫల్యానికి కేరాఫ్ అడ్రస్‌గా, మోసానికి మారుపేరుగా మారిపోవడాన్ని వారు తెలుసుకొని ఎన్నికల్లో మార్కులు వేశారు. దీంతో డిపాజిట్ల కోసమే బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీకి రేవంత్ పుణ్యమాని అవి కూడా దక్కలేదు. మొత్తం 70 స్థానాల్లో పోటీ చేసిన హస్తం పార్టీకి 67 చోట్ల డిపాజిట్లు గల్లంతయ్యాయి. 69 చోట్ల ఆ పార్టీ మూడో స్థానానికే పరిమితమై తెలంగాణలో రేవంత్ పాలన ఎలా ఉందో దేశవ్యాప్తంగా చాటిచెప్పింది.

> ఢిల్లీ ఎన్నికల కోసం రేవంత్‌రెడ్డి ప్రచారానికి వెళ్లినప్పుడు అక్కడే ఉండే ఓ జర్నలిస్టు మిత్రుడు నాతో మాట్లాడారు. తెలంగాణలోనే రేవంత్ పాలనపై తీవ్ర వ్యతిరేకత వస్తున్నదని, హామీల అమల్లో వైఫల్యంపై ప్రజలు రోడ్డెక్కి నిరసనలు చేస్తున్నారని, ఇంటి పోరును చక్కదిద్దకుండా ఢిల్లీ కొచ్చి ఏం చేస్తారని, అక్కడ పథకాల అమలుకే నిధులు లేవని ఢిల్లీ ప్రజలకు ఇచ్చేందుకు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. రేవంత్‌ను ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రేవంత్ ప్రచారం వల్ల కాంగ్రెస్‌కే నష్టమని ఆయన స్పష్టంగా చెప్పారు. మిత్రుడు చెప్పినట్టే ఫలితాలు వచ్చాయి.

గతంలోనూ మహారాష్ట్ర, హర్యానాల్లో రేవంత్ పాలన విఫల మోడల్‌ను ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ చేతులు కాల్చుకుంది. వాస్తవానికి హర్యానాలో కాంగ్రెస్ గెలుపు నల్లేరుపై నడకేనని చాలామంది విశ్లేషకులు, సర్వేలు తెలిపాయి. పదేండ్ల బీజేపీ పాలనపై నెలకొన్న ప్రజావ్యతిరేకత కూడా హస్తం పార్టీకి కలిసొస్తుందని అంతా భావించారు. కానీ తెలంగాణలో అమలుకాని గ్యారెంటీలను ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీగా గెలుస్తుందనుకున్న రాష్ట్రాన్ని చేజేతులా పోగొట్టుకున్నది. అయినప్పటికీ ఆ పార్టీకి బుద్ధి రాలేదు. మరోసారి మహారాష్ట్రలో వారంటీ లేని రేవంత్ గ్యారెంటీ లనే ప్రచారం చేసింది. ఈసారి రేవంత్‌రెడ్డి స్వయంగా మహారాష్ట్రలో ప్రచారం చేశారు. అనేక నియోజకవర్గాల్లో తిరిగి తన పాలనను చూసి కాంగ్రెస్‌కు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకున్న మహావికాస్ అఘాడీ కూటమికి రేవంత్ వైఫల్యాలు శాపంగా మారి భారీ ఓటమిని మూటగట్టుకున్నది. తాజాగా జరిగిన ఢిల్లీ ఎన్నికల్లోనూ ఓ కాంగ్రెస్ నేత తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 చొప్పున ఇస్తున్నట్టు అబద్ధపు ప్రచారం చేశారు. ఇది ఆ పార్టీ కొంపముంచింది. హామీల అమలులో విఫలమై, చేయని పనులను కూడా చేసినట్టుగా చెప్పుకొంటున్న రేవంత్‌ను నమ్మి ఓట్లు వేస్తే తమ పరిస్థితి కూడా తెలంగాణ ప్రజల మాదిరిగా అవుతుందని గ్రహించిన ఢిల్లీ ఓటర్లు కాంగ్రెస్‌కు, రేవంత్‌కు కర్రు కాల్చి వాతపెట్టారు.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మొదటి నుంచీ రేవంత్ సర్కారుపై ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉన్నది. ఇటీవల సొంత పార్టీ నేతలే గ్రూపులు కట్టి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. మరోవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు కూడా రేవంత్‌కు తలనొప్పిగా మారింది. క్రెడిట్ కొట్టేద్దాం అనుకున్న బీసీ కులగణన కూడా బూమరాంగ్ అయింది. పథకాల అమల్లో వైఫల్యంపై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు రేవంత్‌కు పక్కలో బల్లెంలా మారారు. ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న రేవంత్‌రెడ్డి బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కాంగ్రెస్‌లో ఉంటూనే, ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రత్యక్షంగా ప్రచారం చేస్తూ, పరోక్షంగా బీజేపీ గెలుపునకు బాటలు వేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డిని సీఎం పీఠం నుంచి తప్పిస్తారనే బలమైన సంకేతాలు కనిపిస్తున్నయి. వారు తప్పించేవరకు చూడడం కంటే ఇప్పుడే రేవంత్‌రెడ్డి తట్టాబుట్ట సర్దుకోవడం ఉత్తమం.

(వ్యాసకర్త: శాసనసభ్యులు, హుజూరాబాద్)

రేవంత్ స్టాక్ సూచీలన్నీ పతనమే!

టంకశాల అశోక్

ముంబై స్టాక్ మార్కెట్లో షేర్ల సూచీలు పెరగడం, పతనం కావడం రోజూ జరిగేదే. ఒక్కోసారి భారీగా కూడా. ఆ మార్పులను చూసి కొందరు భావోద్వేగాలకు లోనవుతుంటారు. కానీ అక్కడ తెరవెనుక జరిగే క్రీడలు తెలిసిన వారు తాపీగానే ఉంటారు. ఏ కంపెనీ సూచీలైనా, ఏ కారణంగానైనా, వరుసగా పతనమవుతుంటే మాత్రం అది ప్రమాదానికి సూచిక అవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచీలు అన్నీ ఆ విధంగా ప్రమాదకరంగా పతనమవుతుండటం గమనించాల్సిన విషయం.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 14 మాసాలు పూర్తయ్యాయి. ఈ విధమైన సూచీల పతనం అందులో కొంతకాలం పాటు జరిగి ముగిసి ఉంటే పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం కొత్తది, పదవికి తను కొత్త కనుక. దానిని హనీమూన్ కాలమంటారు. ఏడాది పూర్తయి మరో రెండు నెలలు గడిచిన వెనక కూడా సూచీ పతనాలలో మార్పు లేక పోతే? మిగిలిన విషయాలు కొంతసేపు అటుంచి తాజాగా జరిగినవి ముందు చూద్దాం. మరికొందరు ముఖ్యులైన సహచరులతో కలిసి రేవంత్ రెండు రోజుల క్రితం ఢిల్లీ వెళ్లారు. అక్కడ ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. పార్టీకి మకుటం లేని మహారాజైన రాహుల్‌గాంధీని కలిసేందుకూ ప్రయత్నించారు. గత ఆరు మాసాల వలెనే ఈసారి కూడా ఆయన అపాయింట్‌మెంట్ లభించలేదు.

ముఖ్యమంత్రి స్టాక్ సూచీ పతనానికి ఇదొక బలమైన సూచన. ఈ ప్రముఖులంతా ఢిల్లీకి వెళ్లేదే అక్కడి నుంచి పిలుపు వచ్చిన మీదట. అందుకు సన్నాహకంగా ముందు రోజున హైదరాబాద్‌లో పార్టీ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. దీనిని బట్టి ఢిల్లీ పర్యటన కీలకమైందనే అభిప్రాయం కలిగింది. ఆ పర్యటన అజెండా రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ నియామకం, మంత్రి వర్గ విస్తరణకు ఆమోదం అనే వార్తలు వెలువడ్డాయి. అటువంటి అవకాశం ఉందనే నమ్మకంతో పీసీసీ ఆశావహులు, మంత్రి వర్గ ఆశావహులు పెద్ద సంఖ్యలో ఢిల్లీ చేరుకున్నారు. చివరకు పార్టీ కార్యవర్గానికి దాదాపు తుదిరూపు వచ్చింది కానీ, మంత్రివర్గ అంశం అసలు ముందుకు కదలలేదు. ఖర్గే, వేణుగోపాల్ స్థాయిలో చర్చలు జరిగినా ఎటూ తేలకపోవడం కన్నా ముఖ్యంగా, ముఖ్యమంత్రికి రాహుల్‌తో సమావేశానికి అవకాశం లభించకపోవడంతో ఆయనతో నేరుగా ఏమీ చెప్పుకోలేకపోయారు. రాహుల్ అపాయింట్‌మెంట్‌ను తానసలు కోరనేలేదని ఆయన తర్వాత వివరణ ఇచ్చుకోజూశారు కానీ, వారిద్దరి సమావేశం జరగనున్నట్టు ఢిల్లీ వెళ్లడానికి ముందు రోజే మీడియాకు లీకులు ఇవ్వడం గమనార్హం. అలా లీకులివ్వడం, అపాయింట్‌మెంట్ లభించకపోవడం ఇది ఎన్నోసారో తిరిగి వారే లీక్ ఇవ్వాలి.

> **ఇందులో మూడు విశేషాలున్నాయి. ఒకటి, ఆ రోజున ఝార్ఖండ్ ఎమ్మెల్యేలను కలిసి గంటలపాటు ముచ్చటించిన రాహుల్, తెలంగాణ ముఖ్యమంత్రితో సమావేశానికి ఇష్టపడకపోవడం. రెండు రాష్ట్రాలలో ఝార్ఖండ్ కన్నా తెలంగాణ ముఖ్యమైనది. ఝార్ఖండ్‌లో ఒక ప్రాంతీయ పార్టీలో తాము జూనియర్ భాగస్వాములు మాత్రమే కాగా, తెలంగాణలో పదేండ్ల తర్వాత సొంతంగా అధికారంలోకి వచ్చారు.**

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోనున్నారు. అయినా, రేవంత్‌తో సమావేశం పట్ల రాహుల్ ఆసక్తి చూపలేదు. మూడు విశేషాలలో ఇది ఒకటి కాగా, రెండవది తమ ముఖ్యమంత్రికి ఆయన ఆరు నెలలుగా అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం. ఇది అసాధారణమైన స్థితి. అటువంటి పరిస్థితి బలమైన కారణాలు లేకుండా ఏర్పడదు. రేవంత్‌రెడ్డికి సంబంధించి అవి ఏమిటై ఉండవచ్చున్నది ప్రశ్న.

మూడవది ప్రభుత్వం ఏర్పాటై 14 మాసాలు గడిచినా మంత్రివర్గ విస్తరణకు అనుమతి లభించకపోవడం. మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఇంకా మిగిలి ఉన్నాయి. హోం, విద్య, మున్సిపల్ వ్యవహారాలు వంటి ప్రధానమైన శాఖలు ముఖ్యమంత్రి వద్దనే ఉన్నాయి. ఈ శాఖలలో పరిపాలన సరిగా లేదనే విమర్శలు వస్తున్నాయి. పదేండ్ల తర్వాత అధికారానికి వచ్చినవారు ఎంతో బాగా నిర్వహించి ప్రజల మెప్పు పొందవలసిన శాఖలివి. ఈ మాట రాష్ట్ర, జాతీయ నాయకత్వాలకు తెలియనిది కాదు. అయినప్పటికీ ముఖ్యమంత్రి పదేపదే ప్రయత్నించినా ఢిల్లీ నాయకత్వం తనను లెక్కచేయకపోవడం అవమానకరం. అటువంటి ఉపేక్షకు రాహుల్‌ను కూడా తప్పుపట్టవలసిందే. కానీ, ఆయన రేవంత్‌ను ఉపేక్షించడమన్నది గమనించదగ్గది. దీని నంతా కప్పిపుచ్చుకునేందుకు ఆయన, రాహుల్‌తో తనకు గ్యాప్ ఏమీ లేదని రేవంత్‌రెడ్డి సంజాయిషీలు ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇంతచేసీ చివరకు మంత్రి వర్గ విస్తరణ ఇప్పట్లో ఉండబోవడం లేదని ముఖ్యమంత్రి ప్రకటించారు. అనగా కాంగ్రెస్ అధినాయకులు, రాష్ట్ర నాయకులు కలిసి తెలంగాణను మూడింట రెండువంతుల క్యాబినెట్‌తోనే నిరవధికంగా పాలించదలిచారన్న మాట. అందువల్ల పరిపాలన మరికొంతకాలం కుంటుపడినా వారికి లెక్కలేదు.

ఈ పరిస్థితుల్లో రేవంత్‌రెడ్డి స్టాక్ సూచీలు ఊర్ధ్వముఖంలో ప్రయాణిస్తాయా లేక అధోముఖంలోనా? ఇది చాలదన్నట్టు ఢిల్లీ పర్యటలో తాను అపాయింట్‌మెంట్ కోరలేదని (ఆ మాట నిజమైతే ఢిల్లీ వెళ్లినా కోరకపోవడం ఎందుకనే సందేహం తలెత్తుతుంది).

> **రాహుల్‌తో తనకు గ్యాప్ ఏమీ లేదని రేవంత్‌రెడ్డి సంజాయిషీలు ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇంతచేసీ చివరకు మంత్రి వర్గ విస్తరణ ఇప్పట్లో ఉండబోవడం లేదని ముఖ్యమంత్రి ప్రకటించారు. అనగా కాంగ్రెస్ అధినాయకులు, రాష్ట్ర నాయకులు కలిసి తెలంగాణను మూడింట రెండువంతుల క్యాబినెట్‌తోనే నిరవధికంగా పాలించదలిచారన్న మాట. అందువల్ల పరిపాలన మరికొంతకాలం కుంటుపడినా వారికి లెక్కలేదు.**

ఈ పరిస్థితుల్లో రేవంత్‌రెడ్డి స్టాక్ సూచీలు ఊర్ధ్వముఖంలో ప్రయాణిస్తాయా లేక అధోముఖంలోనా? ఇది చాలదన్నట్టు ఢిల్లీ పర్యటనలో మరొకటి జరిగింది. ఒక ప్రత్యేక విమానం నిండేటంత స్థాయిలో పీసీసీ కార్యవర్గాన్ని తయారుచేయనుండటం. జాబితా ప్రకటన అయితే ఇంకా జరగలేదు కానీ, అన్ని పత్రికల్లో ఒకే విధంగా వెలువడిన వార్తలను బట్టి నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులు, 20 మంది వరకు ఉపాధ్యక్షులు ఉండబోతున్నారనుకోవాలి. అయితే, కాంగ్రెస్ పార్టీ వ్యవహారం గురించి తెలిసిన వారెవరూ ఇవి తుది సంఖ్య అని నమ్మరు. వారి నియామకాలు ఎప్పుడూ పుష్పక విమానం పద్ధతిలో ఉంటాయి కనుక. కార్యనిర్వాహక అధ్యక్షుల సంఖ్య, ఉపాధ్యక్షుల సంఖ్య అంతకు రెట్టింపు అయినా ఆశ్చర్య పడనక్కరలేదు.

ఇవిగాక ప్రధాన కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, వివిధ విభాగాల వారు ఉండనే ఉంటారు. వారందరి కోసం మామూలు 320 సీట్లుండే బోయింగ్ 777-200ఈఆర్ విమానం సరిపోదు గనుక ఎయిర్ బస్ ఎ-380ని ఎంచుకోవాల్సి ఉంటుంది. అందులో సీట్ల సంఖ్య 853. అలాగే వారందరికీ గాంధీభవన్ చాలదు కనుక, పక్కనే ఉన్న భీంరావుబాడను మరోసారి ఆక్రమించాల్సి రావొచ్చు. అప్పుడు ప్రతిష్ఠ ప్రజల దృష్టిలో పరిపూర్ణమవుతుంది. అయితే ఒక చిక్కు ఉన్నది. డిమాండ్ తగినంత లేనందువల్ల ఈ తరహా విమానాల తయారీ కొంత కాలం క్రితం ఆగింది. ఇక్కడి నుంచి ప్రత్యేక ఆర్డర్ వెళ్లిన పక్షంలో కంపెనీ వారు తయారు చేయవచ్చు.

రేవంత్‌రెడ్డికి రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడానికి ఒక అదనపు కారణం కూడా ఉందేమో తెలియదు. రేవంత్ ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి శనివారం నాటి ఫలితాల్లో సున్నా సీట్లు మాత్రమే వచ్చాయి. అలా జరగనున్నదని రాహుల్‌కు ముందే తెలిసి ఉండవచ్చునా? రేవంత్ అక్కడ ప్రచారంలో పాల్గొంటూ, కాంగ్రెస్‌కు గత రెండు ఎన్నికల్లోనూ సున్నా, సున్నా వచ్చినా ఈసారి మాత్రం అధికారానికి వచ్చి తీరగలదన్నారు. తన ప్రభుత్వం తెలంగాణలో అన్ని హామీలు అమలు పరిచిందని, ఢిల్లీ హామీలు కూడా అమలు జరిగేటట్టు చూడటం తన బాధ్యత అని నొక్కి చెప్పారు. ఆయన ఇదే విధమైన ప్రచార ఫలితాలను మహారాష్ట్రలో చూసినందున, ఢిల్లీలోనూ అదే జరగబోతున్నట్టు రాహుల్‌కు పక్షి శకునం అందిందేమో తెలియదు. లేనట్లయితే ఆరు నెలల నిరీక్షణ తర్వాత కనీసం ఈసారైనా తనను సమావేశానికి సాదరంగా ఆహ్వానించి ఉండేవారు. ఇదిలా ఉండగా, తన సూచీలను పెంచే, లేదా తగ్గించే మాటలు మరొక రెండు ఈ నెల 9వ తేదీన కేరళలో అన్నారాయన. ఢిల్లీలో 'ఆప్'ను కావాలనే ఓడించామన్నారు. హర్యానాలో తమను ఓడించినందుకు అది ప్రతీకారమని చెప్పారు.

> **హర్యానాలో ఓటమికి కారణం 'ఆప్' అవునో, కాదో తెలియదు కానీ, 'ఇండియా' కూటమికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహించే తీరేమిటో ఆయన బట్టబయలు చేశారు. రెండవది, దక్షిణాది రాష్ట్రాల పట్ల ప్రధాని మోదీ ప్రభుత్వ వివక్ష, ఒకే దేశం, ఒకే ఎన్నిక పద్ధతి వల్ల ఈ ప్రాంతానికి కలిగే నష్టం గురించి. అంతవరకు బాగానే ఉన్నది. కానీ ఆ విషయమై నిరసనలకు 'అవసరమైతే' తానే 'చొరవ' తీసుకుంటానని గంభీరంగా ప్రకటించారాయన. దక్షిణాది లోని ఇతర ముఖ్యమంత్రులందరూ, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా, ఈ విషయమై 'చొరవ' తీసుకోవడం చాలాకాలం క్రితమే మొదలైనట్టు రేవంత్‌రెడ్డికి తన సలహాదారులు, స్పీచ్ రైటర్లు చెప్పినట్టు లేరు.**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్టాక్ సూచీలు పెరగడం, తగ్గడం 5 అంశాలపై ఆధారపడి ఉంటాయి. ఒకటి, సొంత పార్టీలో తన విలువ. రెండు, పరిపాలన తీరు. మూడు, మంత్రి వర్గంలో తనకుండే గౌరవం. నాలుగు, ప్రజల్లో విశ్వసనీయత. ఐదు, ఢిల్లీ నాయకత్వానికి ఏర్పడే నమ్మకం. గత 14 నెలల ఆయన పరిపాలనను, వ్యక్తిగత వ్యవహరణను, ఇతరులతో సంబంధాలు నెరిపే తీరును గమనించినప్పుడు ఈ సూచీలు అన్నింటికి అన్నీ పతనమవుతూ వస్తున్నట్టు మాత్రం అర్థమవుతున్నది.

కులగణనకు అణగారిన వర్గాలు బలి

పుల్లెంల గణేష్
95530 41549

> 75 ఏండ్ల స్వతంత్ర భారతావనిలో కులానికి ఎనలేని పాత్ర ఉన్నది. జాతీయ, ప్రాంతీయ పార్టీలు కులాలను బట్టి తమ విధి విధానాలను, పార్టీ ఎజెండాలను రూపొందిస్తున్నాయి. ఈ క్రమంలోనే, తాము అధికారంలోకి వస్తే కులగణన చేపడతామని తెలంగాణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇక, తప్పని పరిస్థితుల్లో కులగణన చేపట్టిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక పార్టీలు, కులమతాలకు అతీతంగా అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ లెక్కలు అందరినీ విస్తుపోయేలా చేశాయి.

నాడు కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో ఎస్సీ జనాభా 63,60,158 (18 శాతం) ఉండగా, ఎస్టీ జనాభా 36,02,288 (10శాతం) ఉన్నది. బీసీ జనాభా 1,85,61,856 (51శాతం) కాగా, ముస్లిం జనాభా 46,25,062 (13శాతం) ఉన్నది. అగ్రకులాల జనాభా 31,29,160 (8శాతం) ఉండగా, హిందూ బీసీ 51 శాతం, ముస్లిం బీసీ 10 శాతం, ఓసీ హిందువులు 8 శాతం, ఓసీ ముస్లింలు 3 శాతం ఉన్నారు. కానీ, తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన వివరాలను పరిశీలిస్తే బీసీ జనాభా 1,64,09,179 (46.25 శాతం), ఎస్సీ జనాభా 61,84,318 (17.43 శాతం), ఎస్టీ జనాభా 37,05,928 (10.45 శాతం), ఓసీ జనాభా 47,21,115 (13.31 శాతం), ముస్లిం బీసీలు 35,76,588 (10.08 శాతం), ముస్లిం ఓసీలు 8,80,424 (2.48 శాతం)తో మొత్తంగా ఓసీ జనాభా 56,01,539 (15.79 శాతం) ఉన్నది. అంటే గత పదేండ్లలో రాష్ట్రంలో ఓసీల జనాభా పెరిగింది కానీ బీసీ, ఎస్సీ, ఎస్టీ జనాభా తగ్గింది. దీంతో ప్రతిపక్ష పార్టీ నాయకులు, దళిత, బహుజన మేధావులు, విద్యావంతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 8 శాతం అగ్రకులాలు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో అగ్రకుల జనాభా దాదాపుగా రెట్టింపు కావడం నమ్మశక్యంగా లేదు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అగ్రకుల జనాభా శాతాన్ని పెంచి, బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభాను తగ్గించినట్టు అనిపిస్తున్నది. ఈ లెక్కల కారణంగా సమాజంలో ఎక్కువగా ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎక్కువ నష్టం జరిగే అవకాశం ఉన్నది.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లోక్‌సభలో మాట్లాడుతూ తెలంగాణలో 90 శాతం బీసీ ఎస్సీ, ఎస్టీలే ఉన్నారని చెప్పారు. కానీ, కులగణన సర్వేలో మాత్రం 75 శాతం వరకు బీసీ, ఎస్సీ, ఎస్టీలను చూపించారు. అంటే 15 శాతం అణగారిన వర్గాలను బలి చేసినట్టుగా అర్థం చేసుకోవచ్చు. వారి జనాభాను ఎక్కువ చేసి చూపిస్తే వారికి సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రిజర్వేషన్ కల్పించాల్సి వస్తుంది. ఇది గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ మనుగడ కోసం, ఆధిపత్యం చెలాయించడం కోసం వారి జనాభాను పెంచుకుని బీసీ, ఎస్సీ, ఎస్టీల శాతాన్ని తగ్గించినట్టు అర్థం చేసుకోవచ్చు.

> **కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల, జనరల్ విభాగంలో అగ్రకుల అభ్యర్థులే విద్య, ఉద్యోగ రంగాల్లో లాభం పొందుతున్నారు. కాబట్టి ఈ రిజర్వేషన్లను తెలంగాణ అగ్రకులాలు కాపాడుక